

శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్      ఎడిటర్స్ : VAS ప్రసాద, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

| | | |
|---|---|---|
| సంపుటి : 06<br>సంచిక : 10 | **నేపథ్యం:**<br>**సత్సంగం - వ్యక్తిగత, సామూహిక శ్రేయస్సు** | చైత్ర పౌర్ణమి<br>April 6, 2023 |

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ బ్రహ్మం గారి మఠంలోని ఈ సత్సంగం అసంతృప్తి లేకుండా జీవించుటకు మహాత్ముల సాంగత్యమే మార్గము అని తెలుపుతోంది: http://saimastersevatrust.org/Speeches/Milarepa_Foreword.mp3 |


సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వం
నిర్మోహత్వే నిశ్చలతత్వం నిశ్చల తత్వే జీవన్ముక్తి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 3 |
| 2 | భక్తుల అనుభవాలు | 4 |
| 3 | సార్ సత్సంగం ( డైరి విషయాలు) | 21 |
| 4 | శ్రీ భరద్వాజ మాస్టర్ లెటర్లు | 23 |
| 5 | సార్ సత్సంగం | 28 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 30 |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి




సద్గురు శ్రీ  సుబ్బరామయ్య మహారాజ్

## సంపాదకీయం

“వనరులు గల సత్సంగ హాలు, ఆశ్రమము మరియు ప్రచార కేంద్రము, హోమియో సేవాకేంద్రము మరియు పాఠశాల అయితే దశాబ్దంలో ప్రాంతాన్ని మార్చవచ్చు” - శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య సార్ కి వ్రాసిన లెటర్ లోనిది.  దీనికి ఒక ఉదాహరణే

[redacted] ఇంట్లో ప్రారంభించిన సత్సంగము సుమారు రెండు దశాబ్దముల కాలంలో ఆ గ్రామంలోనే గాక చుట్టూ ప్రక్కల గ్రామాలలో కూడా విస్తరించింది. మాస్టర్ చెప్పి ఆచరించిన పారాయణ, సత్సంగముల వల్ల తమ జీవితాలే గాక తమ కుటుంబ సభ్యుల జీవితాలలో తృప్తి, ఆనందం వెల్లివిరుస్తున్నాయి. ఈ గ్రామాలలోని సత్సంగ సభ్యులందరికీ శ్రీ సాయి, శ్రీ భరద్వాజ మాస్టర్ లు ఎంతోమంది మహనీయుల దర్శన ఆశీస్సులు ఇప్పించటమే గాక మంచి మార్గంలో నడిపిస్తున్నారు. అవసరమైనప్పుడు శ్రీ దర్గాస్వామి, శ్రీ సుబ్బరామయ్య సార్ ల రూపంలో అప్రమత్తతని కలిగించి సాయి సాన్నిధ్యం కలిపిస్తున్నారు.

## భక్తుల అనుభవాలు


శ్రీమతి గొర్తి లక్ష్మి గారు (దమ్మపేట) తమకు శ్రీ సాయి, శ్రీ భరద్వాజ మాస్టర్, శ్రీ వెంకయ్య స్వామి కృప పొందేటట్లు శ్రీ సుబ్బరామయ్య సార్ ఎలా మార్గదర్శకం చేసారో, ఎలా తమ పిల్లల్ని సమాజానికి ఉపయోగపడే జీవిత విధానంలో సంస్కరిస్తున్నారో ఇక్కడ పంచుకుంటున్నారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

మొదట శ్రీ సాయిబాబా అనుగ్రహం, పరిచయం 1980-81లో శ్రీ చింతా లక్ష్మీనారాయణగారి సతీమణి ద్వారా శ్రీ సాయిబాబా చరిత్ర ( శ్రీ సాయి లీలామృతం) గూర్చి, శ్రీ భరద్వాజ మాస్టారి గురించి వినడం జరిగింది. అదీ ఒక చిక్కు పరిస్థితిలోనే. మా పెద్దబ్బాయి సాయి సుబ్రహ్మణ్యంకు చిన్నతనంలో గుండెలో చిల్లు ఉందని ఆపరేషన్ చేయాలని ఆ సమయంలో తెలిసి బాధపడుతుంటే బాబా గూర్చి చెప్పి చరిత్ర పారాయణ చేస్తే మేలవుతుందని చరిత్ర కూడా వారు ఇచ్చారు. తర్వాత మద్రాసులో ఆపరేషన్ చేయించాము. అచ్చట మూడు వారాలు ఉన్న సమయంలో బాబా ఫోటో పెట్టి మొదట మావారు పారాయణ చేసారు. బాబా దయ వలన ఆపరేషన్ సజావుగా జరిగి క్షేమంగా ఇంటికి వచ్చాము. అప్పటికి బాబాపై నాకు అంత విశ్వాసం, శ్రద్ధ కలగలేదు. అప్పుడు చిన్న పల్లెటూరులో ఉండేవారము. అప్పటికి నాలుగు నెలల తర్వాత మా బాబుకు ఒకసారి హై టెంపరేచర్ వచ్చి కళ్ళు తేలవేస్తే ప్రమాద పరిస్థితిలో ఏమీ తోచక 'బాబా, బాబా - రక్షించు' అని ప్రార్థించగా కొద్ది సేపటికి చక్కబడటంతో, తెల్లవారి మొదలుపెట్టి నాలుగు సప్తాహాలు నెలరోజులూ సాయి లీలామృతం పారాయణ చేయడంతో శ్రీ సాయినాధుని పై భక్తి, విశ్వాసం

[redacted]
కల్గించారు.

## సత్సంగం ప్రసాదించటం:

దమ్మపేటకు ఉద్యోగరీత్యా వచ్చాక 1986 లో శ్రీ లక్ష్మీనారాయణ గారి దంపతులతో పాటు ఒంగోలు లో శ్రీ భరద్వాజ మాస్టారిని దర్శించే భాగ్యం కలిగింది. శ్రీ భరద్వాజ మాస్టారి గారి జన్మదిన సందర్భంగా వారి పూజలో పాల్గొని మా ఇద్దరి పిల్లలతో తిరిగి వచ్చేటప్పుడు మా ఊరులో శ్రీ మాస్టారిని బాబా గూర్చి చెప్పుటకు రమ్మని ఆహ్వానించాము. శ్రీ మాస్టారు **"మీరు మీ ఊరి వారితో సత్ సంగం చేసు కోండమ్మ, వస్తాను"** అన్నారు.


మా ఇంటి ప్రక్కనే అంగనవాడి స్కూల్ ఉండటం, స్కూల్ అయిపోయే టైం లో పిల్లల్ని పిలచి కొంచెం ప్రసాదం పెట్టడం, దాని ద్వారా వారి తల్లిదండ్రులకు బాబా సత్సంగం పరిచయం కావటం జరిగింది. మా ఊరిలో వారికి బాబా ఎన్నో దివ్య అనుభవాలు ఇచ్చారు. అట్లా శ్రీ మాస్టారి ఆశీస్సులతో సత్సంగం ప్రారంభమై మొదట ఆడవాళ్లు, తరువాత అందరూ పాల్గొనటం వలన మందిరం కూడా ఏర్పడింది. నిత్యసత్సంగం అప్పటినుండి జరుగుతునే ఉంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]


శ్రీ సాయి మాస్టర్ దయ వల్ల మాస్టారి వ్రాసిన చరిత్రలన్నీ పారాయణల వలన గురుగీతలో శ్రీ గురువు యొక్క తత్వము, భావయుక్తంగా పూజ ఎలా చేయాలో, సద్గురువు, అసలైన మహనీయులు ఎలా ఉంటారో అవగాహన కల్గించారు. మొదటిసారిగా శ్రీ వెంకయ్యస్వామి వారి చరిత్ర పరిచయం శ్రీ దత్త సాంప్రదాయంలోకి తీసుకువచ్చారు. శ్రీ సాయిబాబా పత్రికలో మొదటిసారిగా శ్రీ వెంకయ్యస్వామివారు విజయనగరంలో సమాధి అనంతరం భౌతిక దర్శనం ఇచ్చిన సంఘటన చదివి పులకించటం జరిగింది. శ్రీ వెంకయ్యస్వామి వారి చరిత్ర పంపమని మని-ఆర్డర్ పంపితే, స్వామి చరిత్రతో పాటు, అవధూత బోధామృతం కూడా శ్రీ పెసల సుబ్బరామయ్య గారు పోస్టులో పంపారు. స్వామి గొప్పదనం కొంత వీటన్నిటితో హృదయగతం అయ్యాక 1990 లో మొదటిసారిగా గొలగమూడి దర్శించాము. ఒంగోలులో శ్రీ సాయినాధుని విగ్రహ ప్రతిష్ట చేసిన శ్రీ గులాబ్ బాబా గారిని దర్శించుకుని శ్రీ వెంకయ్యస్వామి వారి సమాధిని దర్శించటం జరిగింది. అప్పుడే మొదటిసారిగా శ్రీ సుబ్బరామయ్య సార్ ని దర్శించటం జరిగింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

ఇహ-పర శ్రేయస్సుకి శ్రీ భరద్వాజ మాస్టర్ గారు చూపించిన మార్గము సద్గురు చరిత్ర పారాయణ, సత్సంగం. మాకు - మా గ్రామములో సత్సంగమునకు నాంది శ్రీ భరద్వాజ మాస్టర్ గారు ఎలా పలికారో కొద్దిగా ఇచ్చట స్మరించు కుందాము.  మా ఉరికి వచ్చి ప్రవచనం చేయమని శ్రీ మాష్టారిని అడిగితే “గ్రామస్తులతో కలిపి సత్సంగం చేసుకోండి - వస్తాను” అని ఆదేశించారు. వారి కృప, వారి ప్రేరణతో అందరూ ఉత్సాహంగా పాల్గొని అందరము కలిపి సత్సంగాలు చేసుకోవడం, హారతులు పాడుకోవడం, గురుపూర్ణిమ, దత్త జయంతి, విజయదశమి, శ్రీరామనవమి, శ్రీ మాస్టర్ గారి ఆరాధన జయంతి, శ్రీ వెంకయ్య స్వామి ఆరాధన ఇవన్నీ ఎంతో ఉత్సాహంగా అందరం చేసుకునేట్లగా శ్రీ మాస్టర్ గారు అందరినీ ప్రేరేపించారు. అందరి మహాత్ముల చరిత్రల పారాయణలు, బోధామృతాలు మననం, భజనలు ఎంతో ఉత్సాహంగా శ్రీ మాస్టర్ గారు అనుగ్రహంతో జరిపించారు. ఇంటింటా, అందరూ ఇష్టమైన పదార్థాలను బాబాకు వదిలేసి పారాయణలు చేసేలా ప్రేరేపించేవారు. ఎందరికో ఎన్నో అనుభవాలు ప్రసాదించారు. ఎన్నోసార్లు ఆపదల నుండి రక్షించారు.

[redacted] సమస్యల నుండి ఎలా రక్షిస్తూ వచ్చారో మచ్చుకు ఒక సంఘటన.

మా ఇంట్లో మా వారికి ఉద్యోగంలో ఒక చిక్కు సమస్య రాగా దాని నుంచి బయట పడుటకు లౌకిక ప్రయత్నాలు విఫలము అయ్యాయి. దాని నుండి బయట పడే మిషతో ఆయననే దత్తక్షేత్రాలకు శ్రీ బాబా తీసుకెళ్లారు. ఆ సమయంలో గొలగమూడి దర్శనం తరువాత ఆ చిక్కు సమస్య నుంచి విచిత్రంగా స్వామివారు రక్షించి దాన్నుంచి బయట వేశారు. అలా స్వామి సన్నిధి కి దగ్గర చేస్తూ ప్రతి విషయంలో బాబా రక్షించుకుంటూ వచ్చారు.

అలాగే సత్సంగంలో కూడా మన అవగాహన తేడా ఉండి, బాగా మహాత్ములని సేవించుకోవాలి అనేటటువంటి ఆరాటమే కానీ సద్గురువులు, అవధూతలు మహాత్ములు తత్వం అనేది ఇంకా అవగాహన కలగలేదు. గురుచరిత్ర, సాయి ప్రభోధామృతము అవన్నీ చదవలేదు. కేవలం సాయి లీలామృతము చదివినా ఈ అవగాహన లేదు. అందువల్ల ఖమ్మంలో ఒకరు బాగా భజనలు చేస్తుంటే బాబాలాగా తల కట్టుతో వారినే బాబా అనుకుంటూ (ఈ సత్సంగం జరుగుతుండగానే) ఆయన వెంట బాగా ఆకర్షణ తోటి ఖమ్మం వెళుతూ ఉండడము, భజనలు చేస్తూ, నామ

[redacted] అన్నట్లుగా అనుకుంటుండే వారము.

ఒక సంవత్సరం పాటు కొన్ని నెలల భజనలు అలా పెడుతుంటే వెళ్ళేవారము. షిరిడీలో ఒకసారి మూడు సప్తహాలు ఆయనతో పాటు వెళ్లి, “ఓం సాయి శ్రీ సాయి జయ సాయి” నామసప్తాహాలు జరుగుతుంటే వారితో పాటు మూడు వారాలు ఉండగా, షిరిడీలో శివ స్వామి అనే ఒక మహాత్ములు, చిత్రంగా నన్ను పిలిపించి “బాబా అంటే ఈ రూపం కాదమ్మా“ అంటూ ఒక దివ్యానుభవం తో ఆత్మ ప్రేరణతో తెలియ చెప్పడం జరిగింది. అవగాహనా లోపం వల్ల ఆధ్యాత్మికత, బాబాపై ప్రీతితోనే  నేను తప్పు దారి పట్టడమే కాక, సత్సంగ సభ్యులందరినీ సరైన అవగాహనలేని భక్తిలో ప్రేరేపించే పొరపాటు, ఆపద నుంచి ఇలా రక్షించారు. ఆ తర్వాత అక్కడి నుంచి వచ్చాక “సద్గురు కృపకు, పాప ప్రక్షాళన కు శ్రీ గురు చరిత్ర దివ్యమైన సాధనము “ అన్న వాక్యము పై శ్రద్ధ కల్గించి శ్రీ  మాస్టర్ సంప్రదాయంలోకి మరల మళ్ళించారు.


మాస్టర్ గారు ప్రేరేపించి సాయి ప్రబోధామృతం, గురుగీత మొదలగు వాటిని పారాయణ  చేయించారు. దాని ద్వారా సద్గురువు అంటే అసలు ఎలా ఉంటారు అనే అవగాహన కలిగించే శ్రీ గురుచరిత్రని ఇంకా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]
చరిత్రలు మాస్టర్ ఇతర రచనలు చదివిస్తూ దత్త సంప్రదాయంలోకి మళ్లించారు.

పూర్ణులు కాని వారిని గురువు అనుకొని, సద్గురుని -విశ్వగురుని తత్వం గుర్తించకుండా నడచుకోవటం, ఎంతటి పొరపాటో మాష్టారి చరిత్రలు చదివాక, వారు హృదయ గతం చేసాక తెలిసింది. ఈ రీతి ఆ పొరపాటు నుంచి కూడా శిరిడి తీసుకెళ్లి, శిరిడీలో ఒక మహాత్ముడు ద్వారా చెప్పించి, మళ్ళీ తిరిగి బాబా పట్ల అవగాహన, సద్గురులు అంటే ఎలా ఉంటారో అవగాహన కలిగించారు.

అంటే లౌకికంగా మనకు ఆపదల్లో, ఇంట్లో వచ్చిన వ్యక్తిగత ఆపదల నుంచి రక్షించడమే కాకుండా, సత్సంగం మొదట్లోనే ఒక సంవత్సరం అవగానే ఇలా పక్కకు వెళ్ళిన దాన్నుంచి, మళ్ళీ వారే ఎంత చిత్రంగా వారే మళ్ళించుకుని ఒంగోలు, గొలగమూడి తీసుకెళ్లి ఈ మహాత్ముల చరిత్రలు, శ్రీగురుచరిత్ర వరుసగా అందరం పారాయణం చేయడం, మళ్ళీ సక్రమమైన సద్గురు మార్గంలో దత్త సంప్రదాయంలో మళ్ళించారు. అదొక గొప్ప అనుభవం, ఇలా సత్సంగంలో మాస్టారు రక్షించుకుంటూ వచ్చారన్నమాట. ఆ తర్వాతే గొలగమూడి శ్రీ సుబ్బరామయ్య సార్ గారి తోటి పరిచయం, అది

[redacted] మళ్ళలేదు.

ఒకవైపు ఈ సత్సంగాలు జరుగుతూ ఉండగా వీటిని జరుపుతూనే, బాబా మా పిల్లల విషయంలో కూడా వారే పూర్తి భాద్యత వహించారు.

ఇలా శ్రీ మాష్టారి చరిత్రలు పారాయణ-సత్సంగము ప్రధానంగా చేసుకుంటూ ఉంటే  పిల్లల చదువులు చక్కగా జరిగేట్లు అడగకనే వారికి మార్గదర్శనం చేశారు. అలాగే పిల్లలవి చదువు విషయంలో కూడా సర్వ ప్రేరణాధికారిగా ఎక్కడ చదివితే వాళ్ళకి చదువు సక్రమంగా జరుగుతుందో ఆ విధంగా జరిపించారు. వాళ్ళిద్దరి ఆరోగ్యాల విషయాల్లో కూడా అలానే చేశారు.


సాయి మూడో క్లాస్ చదువుతూ ఉండగా మా అమ్మగారు  వచ్చి తీసుకువెళ్లి వాళ్ళ దగ్గర చదివించారు. తర్వాత మరల ఏడో క్లాసు మా అక్క పాలకొల్లులో, 8-9 సత్యసాయి గురుకులంలో  ఎక్కడ చదివితే వాళ్ళకి బాగా వీలవుతుందో అక్కడ వాళ్ళని, ఆ ఆ బంధువుల్ని ప్రేరేపించి చేదివించేట్లు, శ్రద్ధగా చదివేట్లు చేసారు. దమ్మపేటలో కాలేజీ లేదు, హాస్టల్ లో పెట్టక్కర్లేకుండా హైదరాబాదులో మా అమ్మ- నాన్నగారు వారి దగ్గర ఉంచి ఇంటర్, B.E చదివించారు. వాళ్ళకి సీట్లు కూడా కాలేజీలో ఫ్రీ సీట్లు వచ్చి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted] చేశారు.

తర్వాత శివ రెండో బాబు చదువు కూడా ఆ విధంగానే జరిపించారు.

శివ చదువు విషయంలో కూడా చిన్నతనంలో నాలుగో క్లాసులో, పిల్లలతో ఆడుతూ తక్కువ మార్కులే వచ్చేవి. ఒకసారి మా చెల్లెలు నన్ను, “నువ్వు సరిగ్గా చదువు చెప్పట్లేదు. ఎప్పుడు సత్సంగాలు భజనలు పారాయణలు అంటూ వాళ్ళని అశ్రద్ధ చేశావు” అని ఉత్తరం రాసింది. నేను శ్రీ మాస్టారు పటం వద్ద బాధగా మాష్టారి తో చెప్పుకోవడం జరిగింది. వాళ్ళ పట్ల సరిగ్గా చేయలేదు ఏమో అని. తర్వాత మా అక్క వచ్చి ఎనిమిదవ తరగతిలో వాళ్ళ ఊరు తీసుకువెళ్లి, వాళ్ల పిల్లలతో చదివించింది. అంతకుముందు కంటే వాడు చాలా బాగా చదువుకుని, శ్రీ గురుచరిత్ర పారాయణ-ప్రదక్షిణలు చేసుకుని పదవ తరగతిలో మంచి మార్కులతో పాస్ అయ్యాడు. తర్వాత B.E ఫ్రీ సీట్ వచ్చింది.

ఇంటర్మీడియట్ హైదరాబాదులో చదివాడు. శివ హైదరాబాదులో ఇంటర్మీడియట్ కి చదవడానికి కాలేజీలో చేరేడు. అయితే వాడికి ఈ సిటీ బస్సులో వెళ్లడానికి అది హైదరాబాదులో, బాగా వెళ్లలేక సాయంకాలం

[redacted]


బలహీనంగా ఉన్నాడని వాళ్ళను ఇంట్లో చిన్నప్పటి నుంచి సరిగ్గా అన్నీ పెట్టడం అవీ చేయలేదు, బలంగా లేడు, సరిగ్గా వాడికి బలమైనటువంటి, ఇది చూడక, అందుకే బలహీనంగా ఉన్నాడు అన్నారు" మా అమ్మగారు వాళ్ళు. ఇప్పుడేమో అసలు సిటీ బస్సు ఎక్కే కాలేజీకి వెళ్లి రాలేకపోతున్నాడు. అందుకని ఇప్పుడు చదువు ఎలా జరుగుతుంది? కంటి సైట్ కూడా వచ్చింది. వీటికి సరిగ్గా చేయలేదు, ఇప్పుడు ఎలా చదవగలుగుతాడు? అన్నారు.

అప్పుడు బాబా తో "ఏం చేయాలి? బాబా నీ గురించి తలుచుకుంటున్నాను అనుకున్నాను, వాళ్ళు అలా అనేటప్పటికీ నువ్వే వాడి సంగతి చూసుకోవాలి" అని మొరపెట్టు కున్నాను. అప్పుడు వెంటనే మర్నాడు బాబా ప్రేరేపించారు. శ్రీ మాస్టర్ గారు ఏదైనా ఒకటి సమస్యగా ఉన్నప్పుడు, ఒక కోరికతో ఉన్నప్పుడు, ఇష్టమైన పదార్థాన్ని వదిలిపెట్టి పారాయణ చేయమని చెప్తూ ఉండేవారు కదా! వెంకయ్యస్వామి గారి బోధామృతంలో కాకబలి గూర్చి చెప్పినది గుర్తుకు వచ్చింది. అయితే అప్పుడు శివకి ఇంక సరే ఇప్పుడు కాలేజీ చదువు జరగాలి. చదివేందుకు శక్తి లేదని కదా సిటీ బస్సు ఎక్కి వెళ్లరాలేకపోతున్నాడు ఇంటర్మీడియట్ లో. అప్పుడు


శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి

శ్రీ దర్గాస్వామి

[redacted] చదువుతూ, ఇష్టమైన పదార్థాన్ని ఏదైనా వదిలిపెట్టి, తినేటపుడు మొదటి ముద్ద బాబాకి స్మరించుకుని బయట తీసిపెట్టి తిను". రోజూ రెండు పేజీలు మాత్రమే చదువు. కాలేజీలో నీ చదువు చదువుకోవాలి కదా. అలా చేయమని చెప్పాను. స్వీట్లు దండం పెట్టుకున్నాడు, ఏ రకమైన స్వీటు తినను అని.

అలా వాడికి ఇష్టమైన స్వీట్ లు బాబాకు వదిలిపెట్టి, వాడు రోజూ ముందు వెంకయ్య స్వామి చరిత్ర నుంచి 2 పేజీలుగా మొదలుపెట్టి, ఒక ముద్ద తీసి పెట్టి అలా ప్రారంభించాడు. వాడికి అలా చెప్పేసిన తర్వాత నేను మళ్ళీ వెళ్ళిపోయాను. అంతే! ఇంక వాడికి నడుం నొప్పి, నీరసం అసలు ఏమీ లేదు. శుభ్రంగా ఆరోగ్యవంతంగా చక్కగా చదువుకునే శక్తి వచ్చి రెండు సంవత్సరాలు ఆ ఇంటర్మీడియట్ చదువు దివ్యంగా సాగింది. అప్పుడు శివ, సాయి ఇద్దరూ కలిసి హైదరాబాద్ లోనే ఉండి చదువుకొనే వారు. వీళ్ళు నాంపల్లి బాబా గారి దగ్గరికి ఆదివారం వెడుతూ ఉండేవారు. ఇంటిలో రోజూ సత్సంగం చేసుకునేవారు. ఆ మధ్యలో సాయికి ఒకసారి భోజనం ఒక మెస్ లో చేసినప్పుడు బాగుండకపోతే మళ్లీ వాళ్ళు ఇద్దరు కలిపి ఒక చోట వంట చేసుకుని తిన్నారు. ఇద్దరూ కలిపి మాష్టారు వ్రాసిన మహాత్ముల

[redacted] బాబా గారి దర్శనం కి వెళ్ళడం తో ఇలా మొత్తం చక్కటి సాంగత్యం-చదువు బాగా సాగిపోయాయి. చదువు కూడా చక్కగా సాగి బాగా మంచి మార్కులతో పాస్ అయ్యారు. ఆరోగ్యం కూడా బాగుంది. శివ ఇంటర్ అయిపోయింది రెండేళ్లను, సాయి రెండు సంవత్సరాలు B.E. అయిపోయింది. ఆ విధంగా అప్పటినుంచి వాళ్లు మహాత్ముల చరిత్రల పారాయణ, మహనీయుల దర్శనము ఈ విధంగా బాబా వాళ్ళని దగ్గరకు తీసుకున్నారు.

శివ B.E. కి పాల్వంచలో చేరేడు. ఇంక అక్కడి నుంచి సుబ్బరామయ్య సార్ గారికి ఉత్తరాలు రాయడం, సార్ మార్గదర్శకము లభించింది. వారేమో వాడినే వంట వండుకుని తినమన్నారు. శివ బయట తినకుండా ఆ నాలుగు సంవత్సరాలు వంట చేసుకుంటూ ఇక్కడ పాల్వంచలో చదివాడు. అక్కడి నుంచి శ్రీ సార్ తరచుగా ఉత్తరాల ద్వారా, అనుభవాల ద్వారా వాడికి తగినట్టు సూచనలు చేయడం సద్గురు కృప.

వాడి యొక్క లక్ష్యము చదువుకోవడమని నీవు కొంత టైం బాబా బాబాకు ఇచ్చి మిగిలిన సమయం అంతా చదువుకోమని అలా ఎన్నో సూచనలు చేస్తూ జాగ్రత్తగా వాడిని చక్కటి సూచనలతోటి నడిపించారు.

ఆ తర్వాత ఇక్కడ సాయి ఏమో B.E. అయిపోయాక M.S. బెంగళూరులో చేశాడు. వాడికి చక్కగా చరిత్ర పారాయణ, సత్సంగం అక్కడ సాగి, చదువు చక్కగా సాగింది. ఆ ఎం ఎస్ చదువు పూర్తి అయిపోయింది.


శివ ప్రైవేటు కాలేజీ లో చదివే గేట్ సీటు రావడం అసలు కష్టం అనుకున్నాడు. ఎందుకంటే అన్నయ్య అంటే అక్కడ ఉస్మానియా యూనివర్సిటీలో హైదరాబాద్లో చదివాడు. మంచి మార్కుల తోటి, అందుకే M.S. బెంగళూరులో వచ్చింది. నేను B.E. పాల్వంచలో చదివాను. ఈ కాలేజీ అంత పెద్దది కాదు. కాబట్టి నాకు రాదు అనుకున్నాడు. కానీ బాబా అనుగ్రహం తో వాడికి వచ్చింది. దర్గా స్వామి కూడా చెప్పారు. మంచి కాలేజీ లో రావడంతో స్కాలర్షిప్ తో చదువుకున్నారు. అసలు ఇంటి దగ్గర నుంచి చాలా డబ్బులు పంపడానికి ఏమీ లేవు! అంత తక్కువ దాంతోటే వాళ్ళకి చదువు ఆ మహాత్ములు సాంగత్యం, హాస్టల్ లో తినక్కరలేకుండా రూమ్ లో వండుకోవడానికి అవకాశం కూడా ఇచ్చారు. ఆ తర్వాత Swithzerland, P.hD. సీట్ రావడం, అలా రావడానికి కూడా వెంకయ్య స్వామి గారు అక్కడ చేరాలని చెప్పి ఆదేశం ఇవ్వడం, ఆ చదువు చేయించడం, తర్వాత


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

విచిత్రంగా జరిగి పోయింది.


ఇంతకీ ఇంత చిన్న చదువులు, అప్పుడు ఉట్టి తెలుగు మీడియం, ఊరికే తక్కువ మార్కులతో, పెద్దగా చదువు కు మేము ఆరాట పడిపోలేదు అసలు. అంటే బాబా అలా కలిగించలేదు. ఈ చరిత్ర పారాయణలో, ఊర్లో అందరు కలిసి సత్సంగాలు చేసుకోవడం, ఎంతసేపటికి ఏదో బాబా కొరకు పొందాలనుకుంటూ అందరం చేసుకుంటూ ఇలా వెళ్లిపోయినట్లుగా ఉండేది. పిల్లల ఆరోగ్యానికి ఎలా చూడాలి? బాగా చదువుకి ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి అనే ఆలోచన లేదు. అలాగే మళ్లీ వాళ్ళ ఫ్రెండ్స్ కాలేజీలు పిల్లలు, అలా అటు-ఇటు చెదిరిపోకుండా ఒక ఉత్తమ సంస్కారాలను ఇవ్వటం చూస్తే --- వాళ్లకి కూడా చరిత్ర పారాయణ, మాస్టారు రచనలు, భరద్వాజ మాస్టారు కలలో కనిపించడము, నాంపల్లిబాబా గారి లాంటి మహనీయుల సాంగత్యం, వారిని సంస్కరించేటట్లు అనుగ్రహించారు. కోరుకోలేదు, శ్రద్ధ పెట్టి కూడా చేయాలి అని అప్పట్లో అసలు తెలియదు. మన పని ధర్మంగా చెయ్యాలని అలా కూడా తెలిసేది కాదు. తర్వాత తెలిసింది. పని సేవగా చేయాలి. లౌకిక ఋణాలు కూడా సక్రమంగా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted] భగవంతుడి సేవగా చేయాలనేది, లౌకిక బాధ్యతలు ఎక్కడ కొంచెం కూడా అలక్ష్యం చేయకూడదని, తెలియకున్నా సద్గురువు పూర్ణం చేసి జరిపించారు.


సాయి ఆరోగ్యం P.hD. సమయంలో తేడా వచ్చి అనివార్యంగా కొంచెం ఇబ్బంది పడాల్సి వచ్చినా ఆ సమయంలో శ్రీ వెంకయ్య స్వామి, సుబ్బరామయ్య గారి దగ్గరికి తరచూ వెళ్ళేట్లు ప్రేరేపించి, ప్రత్యక్షంగా సార్ తో చెప్పుకునేలా చేసి, మాకు విశ్వాసం సడలిపోతున్నా సరే వారి ధైర్యం, విశ్వాసం, సాంగత్యంతో మమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటూ, ఇటు సంస్కరింప చేస్తూ నడిపించారు. అటు అది గడిచిపోయేటట్లుగా చేశారు. అన్నీ గాలి తుఫాన్ లా వచ్చినా అవన్నీ సర్దుకుని చివరికి మంచి చదవు, ఉద్యోగం, ఆరోగ్యం ఇచ్చారు. ఇప్పుడు ప్రశాంతంగా గడుస్తోంది. ఇది నా వ్యక్తిగత అనుభవం.

అంతేకాక సత్సంగం ద్వారా వ్యక్తిగతంగాను సామూహికంగా అందరి కుటుంబాలలో ఇహ పర శ్రేయస్సు కలిగిస్తున్నారు.

దమ్మపేట, ప్రక్క గ్రామాల్లో సత్సంగాలలో పాల్గొనే ఎందరికో ఆరోగ్యాలు, ఉద్యోగాలు, వాళ్ల వాళ్ల పెళ్లిళ్లు విషయాలు సర్వ భాద్యత వారే








[redacted] సమన్వయంతో నడిపిస్తున్నారు. ఆధ్యాత్మికంగా అవగాహన సద్గురు తత్వం పట్ల బోధన పట్ల కలిగిస్తున్నారు. కోరకుండానే ఈనాడు తృప్తి శాంతిగా జీవించేటట్లు అనుగ్రహించారు.


మచ్చుకు రామ కృష్ణ గారు అనే మందలపల్లి సత్సంగ సభ్యుల అనుభవం ఇచ్చట ప్రస్తావిస్తాను. ఈ రామ కృష్ణ గారు తన అనుభవాన్ని ఇలా పంచుకున్నారు. వీరి నాన్న గారి ఆస్థి కోర్టు వివాదాలలో ఉండటంతో విరి బాబాకు ఆ సమస్య టైర్ వరకు రోజూ 3 చపాతీలు నివేదిస్తాను అని మ్రొక్కు కున్నారు. రొజూ అవి ఎవరో ఒకరి ద్వారా 3 మైళ్ళ దూరంలో ఉన్న బాబా గుడికి పంపిస్తుమ్డే వారు. ఆ సమస్య అనుకోని రీతిన పరిశ్కరింప బడి, ధర్మ బద్ధంగానే విరి అస్తి / భూమి వీరికే దక్కడంతో బాబా పై విశ్వాసం మరింత బాల పది, అప్పటి నుండి కృతజ్ఞత గా విరి కుటుంబ సభ్యులే చపాతీలు రొజూ తీసుకు వచ్చి నివేదించే వారు. తారు వాత శ్రీ వెంకయ్య స్వామి నమ స్మరణతో శ్రీ సార్ సమర్పించిన ఇడ్లి లానే తన్న సంఘటనలు అవధూత లీల లో చదివి, చపాతీలు చేసే టప్పటి నుండి తెచ్చే వరకు శ్రద్ధగా స్మరణతో చేయటం అలవాటు అయింది. ఈ మార్పు సత్సంగం వల్ల వీరి కే కాక వారి కుటుంబ మందరికి, వారి నాన్న గారికి కూడా మంచి మార్పు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

[redacted] పోయి ఇంటి వాతావరణమే మారి పోయింది.

అలానే వారి అన్నగారికి ఆస్తి విషయంలో వీరిపై ఎదో భాధ అభిప్రాయం వచ్చింది. కాని వీరు ఆ భావం పెట్టుకోకుండా ఆప్యాయంగా పలకరించడము, ఆదరించడము చేసే వారు. బాబా వారి అన్నగారి మనస్సు చిత్రమైన సంఘటనతో మార్చారు. వారి అన్నగారి అబ్బాయి చదువు పై శ్రద్ధ తగ్గి, చెడు సాంగత్యంలో త్రాగుడు మొ || వానికి అలవాటు పడ్డాడు. డబ్బులు కూడా తెలియకూడ ఖర్చు చేసి కనపడకుండా వెళ్లి పోయాడు. అప్పుడు వీరి పారాయణ చేయటము, ఆ అబ్బాయి జాడ తెలిసి అతనికి వీరి నచ్చ చెప్పి, మాష్టారి రచనలతో సత్సంగ పరిచయంతో అతను మంచి మార్గంలోకి అడుగిడి చదువు, తర్వాత ఉద్యోగం కూడా చేసుకుంటున్నాడు. ఈ సన్నివేసం వల్ల వీరి అన్నకు, వదినగారికి మనసు మారింది. వారి వదినకు అనారోగ్య సమస్య వచ్చినపుడు వీరి సాయం చేయటంతో వారి ఇరువురి కుటుంబాలలో సఖ్యత ఏర్పడింది. సత్సంగం వల్ల ఏర్పడిన ఓరిమి - సహృదయత తో సమస్యలు పరిష్కరింపబడి ఎంతో ఆనంద జివనములో, సేవ కార్యక్రమాల లో కూడా పాల్గుంటు తృప్తిగా గడుపుతున్నారు.

🙏*********సద్గురు దేవా శరణం శరణం** ********🙏



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

## సార్ సత్సంగం (ప్రసాద్ డైరీ)

23-5-2004


- గొలగమూడి స్వామి ఆశ్రమానికి "సకల బాధ నివారణ కేంద్రం" అని పేరు పెడితే బాగుంటుంది.
- అరుణాచల రమణ మహర్షి జ్ఞానప్రదాత
- స్వామి సమాధి చెందిన తర్వాత నాగయ్య గారు చేసిన సేవ అమోఘం! సమాధికి పూజ ఎలా చేయాలో ఆయన ద్వారానే తెలిసింది. నాగయ్య గారు సత్పురుషులు. వారి కోపం నీటి మీద వ్రాసినట్లు! ధైర్యంగా మాట్లాడటం దైవీ సంపత్తి!!

సాయంత్రం:

- మనము చేసేది స్వామి సేవ అని చేయాలి
- మాట్లాడకపోతే ఏమన్నా అనుకుంటారేమోనని భయపడకూడదు. ఒంటరిగా ఉండటానికి ప్రయత్నించాలి. ఒంటరిగా ఉండాలి.
- మనసును ఖాళీగా ఉంచకూడదు. ధ్యానం చెయ్యి!చదువు! పుస్తకానికి అట్ట వెయ్యి. నామస్మరణ చెయ్యి!
- హోమియోపతి క్లాసెస్ కి అటెండ్ అయితే మాకు కూడా ఉపయోగపడతావు.








8-May-2004

ఒక బ్లండర్ గురించి గుర్తు వచ్చి పూజ డిస్టర్బ్ అవుతూ ఉంటే సార్ కి చెప్పకుండా ఉండటం తప్పని సార్ కి లెటర్ రాసిన దగ్గర నుండి డిస్టర్బెన్స్ లేకుండా పోయింది. ఆ లెటర్ సార్ కి తెచ్చి ఇచ్చినప్పుడు సార్ చెప్పినవి.

1. చిన్న పిల్లలప్పుడు అలాంటివి జరిగి ఉంటాయి
2. ఉదాసీనో గత వ్యధః : స్వామి గురించి తెలిసి గొలగమూడి వస్తున్నాము కాబట్టి ఎట్ ప్రజెంట్ ధర్మబద్ధంగా ఉండటానికి ప్రయత్నించాలి
3. సిన్సియర్ గా కృషి, స్వామికృప వలన ఆ బలహీనత తొలగిపోతుంది
4. మాస్టారు ఎగ్జాంపుల్ సముద్రానికి వస్తానని రాకుండా పోవడం బాగా గుర్తుంచుకోవాలి
5. మన వాళ్ళనే ప్రక్కవారు అలా ఊహిస్తే ఎలా ఉంటుందో ఆలోచించాలి

11-4-2004


. ఉదయం హారతి తర్వాత


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

- దైవప్రసాదంగా ఆహారం తినాలి
- సేవ చేస్తే భగవంతుడు అనంతంగా బ్లెస్ చేస్తాడు సార్ మాస్టారు దగ్గర సేవ చేయబట్టి గొలగమూడి లో సద్గురు సేవ దొరికింది
- ఉన్న జాబులో సత్యం ధర్మం తప్పకుండా చేయాలి
- సార్ కలిచేడుఇంటి స్థలంలో ఇంకొకతను ఆక్రమించి కంప నాటితే ఎవ్వరు సహాయం రాకపోతే శేషగిరి రావు గారు గొడ్డలి పట్టుకొని సార్ కి సహాయం చేశారు. అందరికీ భగవంతుడే రక్ష!
- మనుధర్మ శాస్త్రం ప్రకారం ఒకళ్ళు మనల్ని ఫోర్స్ చేసి యాక్సెప్ట్ చేస్తే దాంట్లో తప్పు లేదు. ఆడవాళ్లు ఫోర్స్ చేస్తే వాళ్ళ ఒళ్లో పడుకోవటం తప్పు ఎందుకంటే మనం బ్రహ్మచర్య వ్రతం చేస్తున్నాము కాబట్టి.

## శ్రీ భరద్వాజ మాస్టరుగారి లెటర్లు


**8-4-83న పూజ్య భరద్వాజ మాస్టరుగారు నాకు (శ్రీ సుబ్బరామయ్య సార్) వ్రాసిన లెటరు**

చిరంజీవి సుబ్బరామయ్యకు

ఆశీస్సులు. సాయి కరుణతో ప్రగతి చెందుతున్న మీ పవిత్రకృషికి సంతోషం. సాయి కృతజ్ఞత, ఎమ్. ఒ.. చేరినది. పి.సి. కూడా చేరినది.









[redacted]

శిల్పి చేయాలి. అతడికి వ్రాసి తెలుసుకోవాలి. Barbed Wire fencing వేస్ లోపల బాబాకు వేదిక ఆనించే గోడ (గూడుతో) కట్టేసి దాని ఉత్తర దక్షిణ గోడకు రెండు అడుగులు లోపలికి Asbestos sheets వేసి తర్వాత యథాస్థానంలో గోడలు లేపాక షెడ్ తీసివేయవచ్చునేమో చూడండి. అప్పుడు ప్రతిష్టించిన సాయిని కదలించనక్కరలేదు. చి॥ రమణయ్య ద్వారా మీరు ఆలోచించి ఒక సూచన చేయమనండి. అంత చిన్న (కలిచేడు) గ్రామానికి ఆ ప్రాంతంలో సాయి ప్రచారం జరుగకముందే అంత ఖర్చుతో మందిరము, విగ్రహము పెట్టడము, దానికి పూజాది నిత్యవిధులకు నిధుల కొరకు ఇబ్బంది పడడం కంటే తాత్కాలికంగా ఒక సత్సంగహాలు శాస్త్రీయ పూజ విధిగా చేయనవసరం లేని రీతిన కట్టుకొని ఈ విధులను ఒకరిద్దరు శాశ్వత ప్రచారకులు మరియు పూజారులుగా నియమించి జీతమిచ్చేందుకే నిధులు ఉపయోగించి ప్రచార కార్యక్రమానికి రమణయ్యకు నేనిచ్చిన లిస్ట్ లోని వసతులు కల్పిస్తే ఎక్కువ వినియోగముంటుంది. క్రిస్టియన్ మిషనరీస్ ఇలా చేయడం వలననే ఎక్కువ విస్తారంగా ప్రజలను తమ సిద్ధాంతంలోకి లాక్కోగల్గుతున్నారు. **వసరులు గల సత్సంగ హాలు, ఆశ్రమము మరియు ప్రచార కేంద్రము, హోమియో సేవాకేంద్రము మరియు పాఠశాల అయితే దశాబ్దంలో ప్రాంతాన్ని మార్చవచ్చు.** అది కమీషనర్ గారితో మాట్లాడండి.

[redacted]
మాట్లాడుతాను. అందరికీ ఆశీస్సులు.

ఇట్లు

భరద్వాజ

సుబ్బమాంబగారి లెటర్

**21-5-83 న పూజ్య మాస్టరుగారు శ్రీమతి టి.వి. సుబ్బమాంబగారికి వ్రాసిన లేఖ**

అమ్మా! నమస్కారములు. మీరు ఆత్రుతతో వ్రాసిన లేఖ చేరినది. చిIIప్రసాదుకు ఇప్పుడే తగు జాబు వ్రాసాను. శ్రీ సాయికి కూడా చెప్పాను. ఆయన దయవలన చిరంజీవి క్షేమముగా ఉండగలడని ఆశిస్తాను.

మీకు నేను గట్టిగా చెప్పేదిదే. మీ కుటుంబ సమస్యలన్నింటినీ బాబాకు నివేదించి నిశ్చలంగా బాబాను స్మరిస్తూ ఎటునుండీ ఏ అవకాశమొస్తే దానిని బాబా పిలుపుగా స్వీకరించండి. మీకు తోచిన యత్నం మీరు చేస్తుండండి. తనను నమ్మినవారికి అన్నవస్త్రాలు లోటుండదని సాయి ప్రతిజ్ఞ. ఎంత కలవారైనా అనుభవించేది, కోరేది వీటినే. ఇక తక్కిన బాధ్యతలు కూడా అంటే బిడ్డలని ఆయనే చూడగలరు. కాని మీ యత్నం కావాలి. ఫలితం బాగున్నా పొంగక, బాగుండకుంటే కృంగక, చేయడం ధర్మం గనుక దానిని బాబా ఆజ్ఞగా భావించి

[redacted] **ఖర్మను నివారించుకొనుటకే. యత్నఫలితాలు వారి వారి బిడ్డల ప్రారబ్ధాల మీద కూడా ఆధారపడుతాయని గుర్తించాలి.** అనుకోకుండా మీ గర్భాన పుట్టినంత మాత్రాన సృష్టి అంతటికీ ఏ ధర్మాలున్నాయో అవి వారికీ ఉంటాయి కదా? అది మరచి అతి వ్యామోహంలో వారి ప్రారబ్ధం ఎలా ఉన్నా మన కోరిక నెరవేరాలంటే ఎలా? అది రామ, కృష్ణాదులకే చెల్లదు. కనుక ఏ వత్తిడైనా జగత్తులో ఇతరులకొస్తే ఎలానో, మనవారికొచ్చినా అలానేనని మీరు గుర్తించుకొనే స్థాయిని సేవించుకోవాలి. వారి బాధలు పూర్తిగా నివారణ కావాలంటే వారు బాబాను అంతగా ధ్యానించాలి గదా? వారి బదులు మనం చేసేది కొంతవరకే గనుక ఆశ, ధైర్యాధైర్యాలు వద్దు. ఏమీ యోచించకుండా ఏది ఎవరికి జరుగుతున్నా అది సృష్టిలో ఎవరికో వారి ప్రారబ్దానుసారం జరుగు తుందని తలచి మన సాధనను కొనసాగించాలి. లేకుంటే దైవంమీదకంటే వీరిమీదే ప్రీతైతే ఎలాగ? వారూ సాధనచేసి దైవ స్వరూపులయ్యేదాకా వారి బాధలు పూర్తిగా ఎలా నివారణ కాగలవు? మన బిడ్డ వచ్చింది గనుక పంట రేపే రావాలంటే రాదు గదా? మనకు ఈ లంపటంలో సాధన కుంటుపడితే జన్మలు తప్పవు. జన్మలున్నంతవరకు ఈ మమకారాలుంటాయి. ఇంకెప్పుడు మనం విముక్తికి సంపూర్ణంగా యత్నం చేసేది? అందుకే రామకృష్ణ పరమహంస అంటారు- **నా సమస్యలన్నీ తీరాక**

[redacted] **ఆగాక స్నానం చేస్తాను అన్నట్లుంటుంది. అని. అది మాయ ఆడే ఆట.** సృష్టిలో సర్వజీవులూ సమానమేననీ, వాటి కర్మ సాధనలే వాటినుద్ధరించాలనీ గుర్తించి ధర్మాన్ని నిర్లిప్తంగా చేస్తుండనిదే ఆయన దయను పొందేదెలా? నిజానికి భగవంతుడొక్కడే మనవాడు. ఆత్మగా సదా మనతో ఉంటాడు. తక్కిన వారంతా అప్పులు రాబట్టుకోవటానికి జన్మ జన్మకీ క్రొత్తవారొచ్చి పోతుంటారు. ఇది దృఢంగా గుర్తిస్తే గాని సాధన చేయలేము. ఈ వ్యామోహాలు వీడకుంటే బాబా బాబా ఎలా అయ్యేవారు? మన సంగతీ అంతే. ఎవరి సంగతి వాళ్ళది. ఈ విషయాలు సదా జ్ఞప్తి యందుంచుకోండి. బాబా దయ చూపగలడు. సబూరి, నిష్ట కావాలి గదా?

ఇట్లు

భరద్వాజ

**-------- సద్గురు దేవా శరణం శరణం --------**

## సార్ సత్సంగం

17:00 mins onwards


http://saimastersevatrust.org/Speeches/WorkIsWorship.mp3


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]
పనిని shrewd గా చేయాలా ఆయనకు సేవ చేసే భాగ్యం ఇచ్చినాడు మనకు.దాన్ని shrewd గా చేయాలా! ఆ టైంలో ఆ షెడ్యూల్ ఆఫ్ టైం లోనే చేస్తాము కదా! మిగిలిన టైం అంతా మనకు ఉంటుంది కదా! మనము ఆ టైమ్ ని ఆయనకు ఉపయోగించాలా!

వీళ్లు వారానికి ఒకసారి చేస్తున్నారు సార్ అంత బిజీ షెడ్యూల్ లో కూడా ఈ సత్సంగము ఒకటా రెండు రోజులయ్యా

నగేష్: ఒకరోజు

సార్: ఏమి అంత బిజీ షెడ్యూల్లో వారానికి ఒకసారి చేయాలని? మళ్ళా ఈ రెండు రోజులు ఇక్కడికి పరిగిస్తాడు. టయాన్ని (టైం) ఆయన కోసం వినియోగించడం! Enlighten చేయటం! ఎవ్వరుంటే పక్కన వారికి Enlighten చేయాల! ఇప్పుడు నేను చెప్పిన శాటర్న్ గాడు వచ్చి మనలో జొరబడి పోతాడు. భగవంతుడిచ్చిన ఆజ్ఞలని పాడు చేయమంటాడు. పాడుచేసిన మొదలు కష్టాలు వస్తాయి అంటే ఎట్లా వస్తాయి? ఇట్టనే వచ్చేది! తేనె, నిమ్మకాయ, ఎర్రగడ్డలు, ఇడ్లీలు, మినపప్పు ఇన్ని ఇచ్చి గ్యాస్ స్టవ్లు పెట్టి ఇడ్లీలు ఇక్కడ పెడితే మనం ఏం చేస్తున్నాము? ఆ శాటర్న్ గాడి మాట విని ఎక్కువగా తినేస్తున్నాము. ఎక్కువగా తినేస్తే ఇహ్ రోజంతా వేస్ట్. వీడు చిన్న

[redacted] జాగ్రత్తగా ఉండాలి. ఇంద్రియాలలో తగ్గిపోతే నీకేం బాధలే! నీవు బాగా తగ్గిపోయి ఉన్నావ్! వాళ్ళ అమ్మవాళ్లు చూస్తే ఏడుస్తారు, ఏడిస్తే ఏడుస్తారు.

నగేష్: ఏడుస్తారు సార్

సార్: మా అమ్మ ఏడుపు పడలేక నేను పోయి భరద్వాజ మాస్టర్ గారి చెప్పినా! మా అమ్మ ఏడుపు పడలేకనే చెప్పినా. చెబితే ఆయన అన్నది ప్రహ్లాదుడ్ని, విభీషణుడ్ని మాత్రమే తీసుకోండి. వారిద్దరే చెప్పినారు సార్ నా కర్మ ఏమోను! ఇంక ఎవరి గురించో చెప్తేనో పోలా గబగబా! ప్రహ్లాదుడు విభీషణుడు చెప్పడమంటే ప్రహ్లాదుడు తండ్రి మాట వినలేదు, విభీషణుడు ఏమో అన్నమాట వినలేదు .వాళ్ళిద్దరినీ ఆదర్శంగా తీసుకోవాల, దేవుడి విషయంలో మనం వచ్చి అడ్డం అని చెప్పిన వాళ్ళల్లా అజ్ఞానులు. వాళ్ళని తోసెయ్ ! ఏడిస్తే నేర్చుకోండి మీ కర్మ మీది! మా కర్మ మాది! ఏందో బిడ్డలుతింటే బాగుంటుంది అని చెప్పి నాశనం చేసింది మా అమ్మే !

నగేష్: ఏడుపే చాల డేంజర్ సార్ !


సార్: అది నిజమే మా అమ్మ ఏడ్చి ఏడ్చి మమ్మల్ని నాశనం చేసింది. నిద్రపోయి అల్లాడుతూ ఉంటే నోట్లో ముద్ద పెడుతుంది. నోట్లో ముద్ద


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

[redacted]

పడేసి పోతుంది మమ్మల్ని. మేమెప్పుడైనా ఒంటేలుకి లేస్తే నోట్లో ముద్ద ఉంటుంది. దాన్ని ఊసిపారెయ్యాలి.

(సశేషం)

## మహాత్ముల వాక్యాలు

శ్రీ మాస్టరుగారు మన మంచి కొరకు ఏమి చెప్పారు? మీరెక్కడుంటే అక్కడ సత్సంగం చేయండి. అదే నాకు లక్షలిచ్చినట్లు అన్నారు. అలా చేసి మనం వారి ఋణం తీర్చుకునేందుకు ప్రయత్నం చేద్దాం.

ఏనాడైనా నీ మనసులో ఆందోళన, భయము, worry వచ్చా యంటే ఆరోజున నీ ధ్యాస భగవానునిపై సరిగా లగ్నంకాలేదని అర్థం. అంటే చాలినంత పారాయణ జరుగలేదని, ఆ జరిగిన పారాయణలో కూడా నీ మనసు సరిగా లగ్నంకాలేదని అర్థం. గనుక whenever you are worried you have to note that your anusthana is not up to mark. So be alert and go deep into parayana and satsanga.

మన కష్టాలు తీర్చుకోవడంలోనూ, సాయికృప పొందడంలోను, పారాయణ పర్యవసానంలోనూ, మహాత్ములు ఆశించేది వ్యక్తిలో moral transformation. అసలు మనలో ఫలానా దోషాలున్నాయి అని గుర్తించి వాటిని పోగొట్టుకొనేటట్లు ప్రయత్నం చేయడం అన్నమాట. అది లేనపుడు వారు చేసే సహాయమంతా అడవిగాచిన వెన్నెల అవుతుంది అన్నమాట.


మానవులందరూ చిన్నా పెద్ద భేదం లేకుండా ఆశ్రమ వాసులు, పీఠాధిపతులూ, బిర్లా, టాటాలు, కడు బీదవారు మనలాంటి మధ్య తరగతి మనుషులు అనుక్షణం ఒక విషయం మరచిపోతున్నారు- అనుక్షణం మనం మృత్యువునకు దగ్గరౌతున్నామనేది పరమ సత్యం.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted] అనుక్షణం దగ్గరౌతున్నామని మరచి పోతున్నాము.

శ్రద్ధా భక్తులనే సంచులు సర్దుకొని రైలురాగానే వెనక్కు తిరిగి చండా వెళ్ళాలి. ఆ రైలు మనకోసం ఆగదుకదా ?

శ్రద్ధకు మందు శరణాగతి ఒక్కటే. హాత్ దరూన్ చలాల్ - గుర్వాజ్ఞలను పాటించండి. అన్నారు శ్రీ అనసూయ మాత గారు.

ఇచ్చిన సదవకాశం సద్వినియోగం చేసుకోలేకుంటే బూడిదై రాలిపోతావు అన్నారు. మాయ ఎవ్వరికీ తనంత తానుగా తనను అతిక్రమించ నివ్వదు. నీ ప్రత్యేక ప్రయత్నం ద్వారా అతిక్రమించు అని చెప్పారు. చాలా కనీస సాధనగా నిత్యం నాలుగు వేళలా సాయి హారతుల్వండి వారు మిమ్ములను రక్షిస్తారు. ఉండే స్థితి నుండి పడి పోకుండా నైనా రక్షిస్తారు అని సెలవిచ్చారు.

-------- సద్గురు దేవా శరణం శరణం ---------

🙏